క్లుప్తంగా

ప్రక్కిలంకలో వలంటీర్లకు వందనం

తాళ్లపూడి: ప్రక్కిలంక పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఇర్లపాటి మౌనికకు సేవా వజ్ర , ఉదయభానుకు సేవా రత్న, మిగిలిన 16 మందికి సేవామిత్ర పురస్కారాలతో సత్కరించారు. సర్పంచ్ యాళ్ల స్వప్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు హాజరయ్యారు. వలంటీర్లను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేసారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజక వర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ యాళ్ల బాబూరావు, నాయకులు విత్తం నాని, ముళ్ల పోశిబాబు, దుర్గారావు పాల్గొన్నారు.

దాహం తీర్చాలంటూ సచివాలయం ముట్టడి

దేవరపల్లి: రెండు నెలలుగా తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గౌరీపట్నం పంచాయతీ పరిధిలోని కొండగూడెం క్వారీ కార్మిక కాలనీ మహిళలు భారీ ఎత్తున సోమవారం ఖాళీ బిందెలతో గౌరీపట్నం గ్రామ సచివాలయాన్ని ముట్టడించారు. ఇదే సమస్యపై గత నెలలో తాము రాస్తారోకో చేయగా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వచ్చి కలెక్టర్‌తో మాట్లాడారని వారు తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు నాచుపట్టి బురదగా ఉంటున్నందున తాగడానికి పనిచేయడం లేదని మహిళలు తెలిపారు. సుమారు రెండు గంటల పాటు ఆందోళన చేసిన మహిళలు సచివాలయ కార్యదర్శి అల్లూరి సత్యనారాయణను ఈ సమస్యపై నిలదీశారు.దాంతో మండల ప్రత్యేకాధికారి జి.రాధాకృష్ణ, ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజు అక్కడకు చేరుకుని మహిళలతో మాట్లాడారు. కాగా సమస్యను ఎమ్మెల్యే వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లగా, కొండగూడెం కాలనీ ఎగువన గల కొండపై బోరు వేసి మంచినీరు సరఫరా చేస్తామని ఆయన బదులిచ్చారు. ఇందుకోసం కలెక్టర్ కె.మాధవీలత రూ.15 లక్షలు మంజూరు చేశారని చెప్పా రు. వారం రోజుల్లో బోరు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

అప్రమత్తత అవసరం.. ఆదమరిస్తే ప్రమాదం

- విద్యుత్తు వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి
- హోం మంత్రి తానేటి వనిత
- భద్రతా వారోత్సవాలు ప్రారంభం



ఆరికిరేవులలో విద్యుత్తు భద్రతా వారోత్సవాల్లో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి వనిత, అధికారులు



నల్లజర్లలో విద్యుత్తు సిబ్బందితో ప్రమాణం చేయిస్తున్న ఏడీఏ రాజబాబు

కొవ్వూరు: విద్యుత్తు వినియోగంలో జాగ్రత్తలు పాటించడం, అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. విద్యుత్తు భద్రతా వారోత్సవాలను సోమవారం సాయంత్రం ఆరికిరేవుల గ్రామంలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ కార్యాలయం వద్ద మంత్రి మాట్లాడుతూ ప్రతి పౌరుడూ తమ నివాస ప్రాంతాల్లో గాని, పొలాల్లో గాని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు తీగెలు, స్తంభాలను గమనిస్తే వెంటనే స్థానిక ఆ శాఖ స్థానిక అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.

ఈనెల 25 నుంచి జూలై 2 వరకూ విద్యుత్తు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ట్రాన్స్‌కో ఏడీఈ పి.అచ్యుతాచారి చెప్పారు. విద్యుత్తు ప్రమాదాల నివారణ, వినియోగం, భద్రతపై ఏడీఈ ఈ సందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అంతకు ముందు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద తాళ్లపూడి, చాగల్లు, కొవ్వూరు మండలాల సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఏఈలు సీహెచ్ శ్రీనివాసరావు, సీహెచ్ వెంకట్రావు, జగదీశ్వరరావు, ఎంపీపీ కాకర్ల నారాయుడు, ఆరికరేవుల సర్పంచ్ మట్టా శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్లు బండి పట్టాభి రామారావు,వల్లభశెట్టి శ్రీనివాస్, ఎంపీడీవో కె.సుశీల, తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

నల్లజర్ల: ఇటీవల విద్యుత్తు ఉద్యోగుల మరణాలు ఎక్కువగా జరుగుతున్నందున ప్రమాదాల నియంత్రణకు సిబ్బంది మరింత అప్రమత్తంగా పనిచేయాలని ఆ శాఖ నల్లజర్ల సబ్ డివిజన్ ఏడీఏ రాజబాబు సిబ్బందికి సూచించారు. విద్యుత్తు భద్రతా వారోత్సవాలను నల్లజర్లలో సోమవారం విద్యుత్తు శాఖ నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యుత్తు శాఖ నల్లజర్ల, అనంతపల్లి, నీలాద్రిపురం సెక్షన్ల ఉద్యోగులతో విధి నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటిస్తామంటూ రాజబాబు ప్రమాణం చేయించారు. ఏఈలు పి.బాపిరాజు, ఎంవీ రమణ, వీవీ నారాయణ, ఎల్ఐ ఈదా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: విద్యుత్తు లైన్ల మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపు, నిర్వహణ పనులు చేసే ముందు సిబ్బంది సరఫరాను నిలిపివేసి జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్‌కో ఏఈ డేవిడ్ నిశ్చల్ సూచించారు. అజాగ్రత్త వహిస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. విద్యుత్తు భద్రతా వారోత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం పెరవలి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఫ్యూజులు వేసేటపుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహిస్తామంటూ విద్యుత్తు శాఖ సిబ్బందితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

నిడదవోలు స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీలు



స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న కొవ్వూరు డీఎస్పీ వర్మ

నిడదవోలు: స్టేషన్‌కు అందిన అన్ని ఫిర్యాదులపైనా పోలీసులు స్పందించాలని, ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ ఆదేశించారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. కేసుల వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు, విజుబుల్ పోలీసింగ్, పిటిషన్ మేనేజ్‌మెంట్, డయల్ 100 కాల్స్, కొన్నేళ్లుగా ఇక్కడ జరిగిన నేరాల వివరాలపై తీసుకున్న చర్యలపై చర్చించారు. హెల్ప్ డెస్క్, రికార్డు, కంప్యూటర్ గదులను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, అక్కడే ఉన్న ప్రజా స్పందన కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై పి.నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నిడదవోలు ఎంఈఓగా మురళి

నిడదవోలు రూరల్: నిడదవోలు ఎంఈఓగా మురళి సత్యనారాయణ సోమవారం సమిశ్రగూడెం ఎంఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఎంఈఓగా పనిచేసిన డి.కిషోర్‌కుమార్ సఖినేటిపల్లి ఎంఈఓగా బదిలీయ్యారు. సత్యనారాయణకు పీఆర్‌టీయూ మండల శాఖ నాయకులు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. పీఆర్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు ఐవీ రమణ, మండల అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌శాస్త్రి, నాయకులు పాల్గొన్నారు.

30 వరకూ వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లింపునకు గడువు

కొవ్వూరు: 2023–24 ఆర్థిక సంవత్సరంలో తొలి అర్ధ సంవత్సరానికి వడ్డీ లేకుండా ఈనెల 30లోగా మునిసిపాలిటీకి ఆస్తి పన్ను చెల్లించవచ్చని కమిషనర్ బి.శ్రీకాంత్ తెలిపారు. పన్ను చెల్లింపునకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ఉన్న అన్ని వార్డు సచివాలయాల్లోనూ ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం ఐదు గంటల లోగా ఆస్తి పన్ను చెల్లించవచ్చన్నారు.

మత్తు జోలికెళ్లారో భవిష్యత్తు చిత్తు

- కొవ్వూరు డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ
- పలుచోట్ల మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా ర్యాలీలు, మానవహారాలు
- పాల్గొన్న పోలీసులు, సెబ్ అధికారులు, విద్యార్థులు



కొవ్వూరు విజయవిహార్ సెంటర్లో విద్యార్థుల మానవహారం

కొవ్వూరు: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల జోలికి వెళ్లి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ సూచించారు. సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ప్రారంభమైన ఈ ర్యాలీ విజయవిహార్ సెంటర్ వరకూ సాగింది. అక్కడ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పట్టణ సీఐ వి.జగదీశ్వరరావు, ఎస్సై డి.భూషణం, పలువురు అధ్యాపకులు మాట్లాడారు. డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్లమని అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వీటీవీ సత్యనారాయణ, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరపల్లి: మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఎస్ఈబీ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో దేవరపల్లి స్టేషన్ సీఐ డి.సుధ ఆధ్వర్యంలో దేవరపల్లిలోని బీహెచ్ఎస్సార్ వీఎల్ఎం డిగ్రీ, పీజీ కళాశాల నుంచి బస్టాండ్ వరకూ విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామంటూ విద్యార్థులతో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై ఎం. శ్రీహరిరావు, ఎస్ఈబీ ఎస్సై సుధీర్ రామశేషయ్య, డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఈబీ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం గోపాలపురంలో జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో రాలీ నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్ వద్ద ప్రారంభమైన ర్యాలీ వైఎస్సార్ జంక్షన్ వరకూ సాగింది. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ డి.సుధ, ఎస్సై కె. రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లజర్ల: స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి జంక్షన్ వరకు స్థానిక ఎస్ఆర్‌కే కళాశాల విద్యార్థులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. సీఐ నున్నరాజు, ఎస్ఐ నరసింహమూర్తి సారథ్యం వహించారు.

మత్తుతో చిత్తు కావద్దు

నిడదవోలు: పట్టణ ఎస్సై పి.నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, వివిధ కళాశాలలు, హైస్కూళ్ల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక గణేష్ చౌక్ సెంటర్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు.

లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించండి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష



గృహనిర్మాణం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే తలారి

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గంలోని జగనన్న లేఅవుట్లలో మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అధికారులను ఆదేశించారు. జగనన్న లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పనపై గృహ నిర్మాణం, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగాల అధికారులతో సోమవారం ఆయన దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిపారు. దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాల్లో 110 జగనన్న లేఅవుట్లు ఉండగా, 44 లే అవుట్లకు బోర్లు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. 44 బోర్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.2.25 కోట్లు మంజూరు చేసిందన్నారు. మిగిలిన 66 లే అవుట్లలో పైపులైన్‌ను విస్తరించాల్సి ఉందన్నారు. మొత్తం 110 లేఅవుట్లలోనూ గృహ నిర్మాణాలు ప్రారంభిస్తున్నందున త్వరగా బోర్ల నిర్మాణం పూర్తిచేసి, నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జల్‌జీవన్ మిషన్, వైఎస్సార్ జలకళ పథకాలపై కూడా ఎమ్మెల్యే సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఎన్.అప్పారావు, గృహనిర్మాణ శాఖ డీఈఈ టి.శేఖర్‌బాబు, నాలుగు మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు టి.అజయ్‌బాబు, డీవీఎస్ఎస్ కుమారి, బంగారయ్య, రామారావు, గృహనిర్మాణ శాఖ ఏఈ ధర్మారావు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి కుళాయిలు అందిస్తాం



ఆరికిరేవులలో జల్‌జీవన్ మిషన్ పనుల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన హోం మంత్రి వనిత



చాగల్లు మండలం ఎస్. ముప్పవరంలో ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వనిత

- హోం మంత్రి తానేటి వనిత
- జల్‌జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన
- ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్ భవనాల ప్రారంభం

కొవ్వూరు: గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు రూ.31.2 కోట్ల వ్యయంతో కొవ్వూరు మండలంలోని ఎనిమిది గ్రామాల్లో పనులు చేపడతామని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. జల్‌జీవన్ మిషన్ పనులకు మండలంలోని ఆరికిరేవుల గ్రామంలో సోమవారం సాయంత్రం ఆమె శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ.21.8 లక్షల వ్యయంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఆర్‌కేబీ వద్ద పాడి రైతులకు పశు దాణా ప్యాకెట్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ గ్రామంలో రూ.20.8 లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని మంత్రి వనిత ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కాకర్ల నారాయుడు, ఆరికిరేవుల సర్పంచ్ మట్టా శ్రీనివాస్, గ్రామ నాయకులు చావా నానిబాబు, మల్లిపూడి రాజేష్, ఏఎంసీ మాజీ చైర్మన్లు బండి పట్టాభి రామారావు, వల్లభశెట్టి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారా యణ, ఎంపీడీవో కె.సుశీల, తహసీల్దార్ బి.నాగరాజు నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎస్.అప్పారావు, ఏఈ కె.రాజాతిలక్ పాల్గొన్నారు.

చాగల్లు, ఎస్. ముప్పవరం గ్రామాల్లో..

చాగల్లు: నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. చాగల్లు, ఎస్. ముప్పవరం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. తొలుత జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా మండలంలోని 17 ఆవాస ప్రాంతాలకు ఇంటింటికీ కుళాయిలు, పైప్ లైన్ల నిర్మాణ పనులకు మంత్రి వనిత చాగల్లు సచివాలయం వద్ద శంకుస్థాపన చేశారు.అనంతరం ఎస్. ముప్పవరంలో రూ.22.50 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, ఆత్మ చైర్మన్ గండ్రోతు సురేంద్రకుమార్, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, చాగల్లు, ఎస్ ముప్పవరం సర్పంచులు ఉన్నమట్ల మనశ్శాంతి, ముప్పిడి మహాలక్ష్ముడు, మండల వైఎస్సార్‌సీపీ మండల గౌరవాధ్యక్షుడు, అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడు 'మోర్త' మృతికి సంతాపం

నిడదవోలు: పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మోర్త సత్యనారాయణ (70) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణ బీజేపీ కార్యదర్శిగా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఆయన పనిచేశారు. సత్యనారాయణ మృతికి బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు నీలం రామారావు, నాయకులు బండి సత్యనారాయణ, మోర్త ప్రమోద్‌కుమార్, సుంకర నరసింహ, జీవీ రమణ, కె. శ్రీనివాస్, మనోజ్‌కుమార్, మోహనరావు, మద్దిపాటి సత్యనారాయణ, జి.వెంకటేశ్వరరావు, మోర్త సాయికుమార్ సంతాపం తెలిపారు.

ఎలక్ట్రికల్ షాపులో అగ్ని ప్రమాదం

రూ.40 లక్షల నష్టం



షాపులో పూర్తిగా దగ్ధమైన సామగ్రి

నిడదవోలు: పట్టణంలో ఓ ఎలక్ట్రికల్ షాపు దగ్ధమైన ఘటనలో రూ.40 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. స్థానిక గణేష్ చౌక్ సెంటర్‌లో గోదావరి ఎలక్ట్రికల్ షాపును గాంచి శంకర్‌లాల్ నిర్వహిస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం అర్ధరాత్రి షాపులో మంటలు చెలరేగాయి. షాపు పూర్తిగా దగ్ధమైంది. అందులోని ఎలక్ట్రికల్ సామగ్రితో పాటు ఫర్నిచర్, ప్లంబింగ్ సామగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. నిడదవోలు అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు తన సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] ... తేది.13.07.2023 ... [illegible]

పాలకొల్లు బ్రాంచ్ — ఫోన్ నెం.08814-224482

1 [illegible]
బకాయి మొత్తం : రూ.63,56,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
ఈ పై పాట్ల మధ్య మొత్తం 961.60 చదరపు గజాలు ఆస్తి నెం-1 నుండి ఆస్తి -4 వరకు ...
రిజర్వు ధర : రూ.40,87,000/- | ధరావత్తు : రూ.4,08,700/-

2 [illegible]
బకాయి మొత్తం : రూ.71,29,660.91 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : [illegible]
రిజర్వు ధర : రూ.14,40,000/- | ధరావత్తు : రూ.1,44,000/-
ఐటమ్ నెం.2 : [illegible]
రిజర్వు ధర : రూ.20,38,000/- | ధరావత్తు : రూ.2,03,800/-

3 [illegible]
బకాయి మొత్తం : రూ.69,57,532/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.41,36,000/- | ధరావత్తు : రూ.4,13,600/-

4 [illegible]
బకాయి సొమ్ము : రూ.58,65,604/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.31,50,000/- | ధరావత్తు : రూ.3,15,000/-

5 [illegible]
బకాయి సొమ్ము : రూ.63,00,208.22 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.31,50,000/- | ధరావత్తు : రూ.3,15,000/-

6 [illegible]
బకాయి మొత్తం : రూ.70,76,877/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.29,99,000/- | ధరావత్తు : రూ.2,99,900/-

7 [illegible]
బకాయి మొత్తం : రూ.1,03,58,057.73 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.77,35,000/- | ధరావత్తు : రూ.7,73,500/-

8 [illegible]
బకాయి మొత్తం : రూ.63,60,595.78 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.11,67,000/- | ధరావత్తు : రూ.1,16,700/-

9 [illegible]
బకాయి మొత్తం : రూ.73,25,016.51పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.30,23,000/- | ధరావత్తు : రూ.3,02,300/-

10 [illegible]
బకాయి సొమ్ము : రూ.65,09,658.10 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.85,00,000/- | ధరావత్తు : రూ.8,50,000/-

SME భీమవరం బ్రాంచి, భీమవరం — ఫోన్ నెం.08816-222159

11 [illegible]
బకాయి మొత్తం : రూ.38,92,951.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.43,91,000/- | ధరావత్తు : రూ.4,39,100/-

భీమవరం UBI బ్రాంచ్ — ఫోన్: 08816-229203, 223584

12 [illegible]
బకాయి మొత్తం : రూ.52,75,519.21 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.44,27,000/- | ధరావత్తు : రూ.4,42,700/-

ఏలూరుపాడు బ్రాంచ్ — ఫోన్: 08816-245379

13 [illegible]
బకాయి సొమ్ము : రూ.13,21,450.38 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.11,70,900/- | ధరావత్తు : రూ.1,17,090/-

ఇలపకుర్రు బ్రాంచ్ — ఫోన్: 08814-2255444

14 [illegible]
బకాయి మొత్తం : రూ.14,37,989.96/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.12,58,000/- | ధరావత్తు : రూ.1,25,800/-

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం — ఫోన్: 08816-234189

15 [illegible]
బకాయి మొత్తం : రూ.29,42,569.72 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.26,93,000/- | ధరావత్తు : రూ.2,69,300/-

16 [illegible]
బకాయి మొత్తం : రూ.30,52,670.85 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.31,32,000/- | ధరావత్తు : రూ.3,13,200/-

17 [illegible]
బకాయి మొత్తం : తేది.30-09-2020 నాటికి రూ.13,74,471.62/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.15,37,000/- | ధరావత్తు : రూ.1,53,700/-

18 [illegible]
బకాయి మొత్తం : రూ.72,60,532.45/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.50,64,000/- | ధరావత్తు : రూ.5,06,400/-

19 [illegible]
బకాయి మొత్తం : రూ.29,97,406.58 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.15,68,000/- | ధరావత్తు : రూ.1,56,800/-

20 [illegible]
బకాయి మొత్తం : రూ.13,64,865.90 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.6,23,000/- | ధరావత్తు : రూ.62,300/-

తణుకు బ్రాంచ్ — ఫోన్ నెం.08819-228699, 223299

21 [illegible]
బకాయి సొమ్ము : రూ.9,56,46,983/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.-1 : [illegible]
మొత్తం ఐటమ్‌లు 2ఏ నుండి 2జి వరకు ఎ 2.60 సెంట్ల భూమి, మొత్తం అన్ని ఐటమ్‌లలో ఎ 2.82 సెంట్ల భూమి= 13,648.80 చ.గజాల స్థలం.
రిజర్వు ధర : రూ.5,63,20,000/- | ధరావత్తు : రూ.56,32,000/-
ఆస్తి నెం.-2 : [illegible]
రిజర్వు ధర : రూ.69,60,000/- | ధరావత్తు : రూ.6,96,000/-
ఆస్తి నెం.-3 : [illegible]
రిజర్వు ధర : రూ.6,46,75,000/- | ధరావత్తు : రూ.64,67,500/-

22 [illegible]
బకాయి మొత్తం : రూ.46,48,033/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.51,70,000/- | ధరావత్తు : రూ.5,17,000/-

23 [illegible]
బకాయి మొత్తం : రూ.16,21,284/- మరియు రూ.13,11,310/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.94,95,000/- | ధరావత్తు : రూ.9,49,500/-

అత్తిలి బ్రాంచి — ఫోన్: 08819-255088

24 [illegible] బకాయి మొత్తం : తేది.31-003-2021 నాటికి రూ.25,19,092.28 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.55,89,000/- | ధరావత్తు : రూ.5,58,900/-

తుందుర్రు బ్రాంచ్ (09841)

25 [illegible]
బకాయి మొత్తం : రూ.14,44,794.41 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : [illegible]
రిజర్వు ధర : రూ.8,19,000/- | ధరావత్తు : రూ.81,900/-

ఇ-వేలం తేది మరియు సమయం: 13-07-2023 మ.1.00 గం.నుండి సా.5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

[illegible] https://ibapi.in [illegible] www.unionbankofindia.co.in [illegible] ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

[illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద [illegible]

తేది : 26-06-2023, ప్రదేశం : భీమవరం | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా